విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ప్రధాని సభకు ఏర్పాట్లు పూర్తి

- నగరానికి చేరుకున్న ప్రధాని, సీఎం, గవర్నర్
- ముందస్తు అరెస్టులతో నిఘా నీడలో నగరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్టులతో విశాఖ నగరం నిఘా నీడలో ఉంది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 638 రోజులుగా నిరసన చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు, మహిళలను అరెస్ట్ చేశారు. అనిచివేతతో ఉద్యమాన్ని అడ్డుకోలేరంటూ కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం రాత్రి విశాఖపట్నం నగరానికి గంట ఆలస్యంగా చేరుకున్నారు. తమిళనాడు రాష్ట్రం మధురైలో భారీ వర్షం కారణంగా ప్రధాని విమానం గంట ఆలస్యంగా బయలుదేరింది. దీంతో ఎయిర్ పోర్టులో మూడు గంటల పాటు గవర్నర్, సీఎం నిరీక్షించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి నుంచి విశాఖపట్నం సాయంత్రం 6:30 గంటలకే చేరుకున్నారు. విమానాశ్రయంలోనే విశ్రాంతి తీసుకొని, ప్రధాని వచ్చాక, అదే ప్రాంగణంలోని ఐఎన్ఎస్ డేగాలో స్వాగతం పలకడానికి వెళ్లారు. ఆ తరువాత ప్రధాని నేవీ గెస్ట్‌హౌస్ చోళాకు పయనమయ్యారు. ఇటు సీఎం జగన్ నగరంలోని పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. మద్దిలపాలెం, సిరిపురం, మీదగా వెళ్లే రహదారులన్నీ మూసివేశారు. శనివారం ఉదయం 9.40 గంటలకు సీఎం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలోని హెలిపాడ్ వద్దకు వస్తారు. చోళ గెస్ట్‌హౌస్ నుంచి ప్రధాని మోదీ నేవీ హెలికాప్టర్‌లో సభాస్థలికి 10.20 గంటలకు వస్తారు. అక్కడ ప్రధానికి జగన్ మళ్లీ స్వాగతం పలుకుతారు. 10.30 గంటల నుంచి 11.45 గంటల వరకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అది పూర్తికాగానే హెలికాప్టర్‌లో బయలుదేరి 12.20 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరతారు. అక్కడ సీఎం తదితరులు వీడ్కోలు పలుకుతారు. సీఎం జగన్ 12.45 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్లిపోతారు.

మూడు లక్షల మందితో ప్రధాని సభకు ఏర్పాట్లు

జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర - కె.కోటపాడు: విశాఖ ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో శనివారం జరగనున్న ప్రధాని సభకు మూడు లక్షల మంది ప్రజలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ సభకు మాడుగల నియోజకవర్గం నుండి ప్రత్యేక ఇన్చార్జిగా జల్లిపల్లి సుభద్రను నియమించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్‌తో సమావేశమై మాట్లాడారు. ఎంతమంది జనాలు వచ్చినా వారికి సరిపడా వాహనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, గొర్రెపోటు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.62.53 లక్షలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి హుండీ ఆదాయం

రెండవ రోజు లెక్కించగా రూ 62,53,888 /- లు వచ్చింది. బంగారం 0.040.400 గ్రాములు. వెండి: 4. 880 కేజీలు భక్తులు స్వామివారికి ముడుపులు మొక్కు బడుల రూపంలో సమర్పించారని పూర్తి అదనపు బాధ్యతల ఇఓ వేండ్రపు త్రినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు ఆనంద్ కుమార్, రమణమూర్తి, వై.శ్రీనివాసరావు, జంగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి నిర్మాణంలో నాణ్యత పాటించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: ఇంటింటికి కుళాయి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగనన్న సేవ ట్రస్ట్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె.నిర్మల చెప్పారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులకు తాగునీరు అందించడంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పైపులైన్లను కనీసం ఒక అడుగు గొయ్యి కూడా సక్రమంగా తీయకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని డిమాండ్ చేశారు.

పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా అంకంరెడ్డి పార్వతి

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్) చైర్ పర్సన్‌గా అంకంరెడ్డి పార్వతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దివంగత నేత అంకంరెడ్డి జమీలు మరణంతో అధ్యక్ష పదవి ఖాళీ అవడంతో ఆ స్థానంలో జమీల్ భార్యను అంకంరెడ్డి పార్వతి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పదవీ నియామకానికి కృషి చేసిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, డిసిసిబి చైర్ పర్సన్ చింతకాయల అనితలకు కృతజ్ఞతలు తెలిపారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలకు పైలా విరాళం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని అర్జునగిరి గ్రామంలో గౌరీవరమేశ్వరి ఉత్సవాలకు టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు ఐదువేల రూపాయలు విరాళం అందజేశారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెంటకోట అమ్మతల్లినాయుడు, కొల్లి శ్రీను, కసిరెడ్డి గణపతి, జాజిమొగ్గల ప్రసాద్, యనమల లక్ష్మణ్, గొర్లి అప్పలనాయుడు, వేపాడ మల్లు, పెంటకోట రామారావు, పెంటకోట కిరణ్, గొర్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - అనకాపల్లి: దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలించాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐయస్ఎఫ్) అధ్వర్యంలో ఈనెల 25న పార్లమెంట్ మార్చ్‌ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా ముఖ్యుల సమావేశం కోడుగంటి గోవిందరావు భవన్‌లో వియ్యపు రాజు అధ్యక్షతన జరిగింది. చలో ఢిల్లీ సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి వియ్యపు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు డొక్కరి హరీష్, జిల్లా సమితి సభ్యులు బుద్దాల బాలాజీ, రాంబాబు, ఒమ్మి సతీష్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబుల్ కలాం 135వ జయంతి

విశాలాంధ్ర - పాడేరు: భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కొండలరావు, జిల్లా విద్యా శాఖాధికారి డా రమేష్, ఐసీడీఎస్ పిడి సూర్య లక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి నందు, విశాఖపట్నం జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయం పరిపాలనాధికారి విఎస్ఎస్ఎన్ శర్మ, క్రిష్టియన్ కార్పొరేషన్ క్షేత్ర సహాయకుడు జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని పెదమాకవరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మొట్ట మొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి జాతీయ విద్యా దినోత్సవం పురిష్కరించుకొని ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేశ్వరరావు సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గిరిజన యోధుడు బిర్సాముండ జయంతి సందర్భంగా ఈ నెల 15 నుండి 21 వరకు పాఠశాలలో సాంస్కృతిక, వివిధ క్రీడ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

దంతవైద్య శిబిరానికి మెగా స్పందన

విశాలాంధ్ర - గోపాలపట్నం: డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఎన్.ఎస్. టి.ఎల్) ప్రధాన నావికా పరిశోధన ప్రయోగశాల అయిన నావల్ సైన్స్ టెక్నలాజికల్ లాబొరేటరీ క్యాంపస్ కుటుంబ సంక్షేమ కేంద్రంలో శుక్రవారం దంతవైద్య శిబిరాన్ని నిర్వహించింది.

ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు డాక్టర్ వై.శ్రీనివాస్‌రావు దంతవైద్య శిబిరాన్ని ప్రారంభంచారు. ది స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ దంత పరీక్షలు చేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.రాజేష్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, వర్క్స్ కమిటీ సభ్యులు ఛైర్మన్ డాక్టర్ మను కోరుల్ల, వర్క్స్ కమిటీ సభ్యులు డాక్టర్ టీవీఎస్ఎల్ సత్యవాణి, సీహెచ్ జయరావు, జి.నాగభూషణం, ఎస్కే సాహు, సీహెచ్ చంద్రశేఖరరావు, అనిల్ కుమార్, దేవీదాసన్, జనకరాజ్, సీనియర్ శాస్త్రవేత్తలు పీవీఎన్ గణేష్ కుమార్, బివిఎస్ఎస్ కృష్ణ కుమార్, డాక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్, డాక్టర్ జీవీ కృష్ణకుమార్, సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ సీహెచ్‌వీయస్సెన్ మూర్తి పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిల దోపిడి ఢిల్లీ వరకు పాకింది

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం: జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి దోపిడి ఢిల్లి వరకు పాకిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన వీడియాలో ఈ విధంగా మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విజయసాయిరెడ్డి అల్లుడి తమ్ముడు శరత్‌రెడ్డి అరెస్టు అయ్యారన్నారు. అలాగే విజయసాయిరెడ్డి కూతురు, అల్లుడు కలిసి భోగాపురం ఎయిర్‌పోర్టు వద్ద నేరాళవలస ప్రాంతంలో 80 ఎకరాల భూమి దోచుకున్నారన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు రోడ్డుకు ప్రతిపాదనలు చేస్తే ఆ రోడ్డు ఈ 80 ఎకరాల భూమికి పక్కగా వేసేందుకు ప్లాన్ కూడా మార్చుకున్నారన్నారు. ఈ నెల 12న విశాఖలో జరిగే సభలో ఇటువంటి దోపిడిదారులు ప్రధానమంత్రితో కలిసి ఉంటే ప్రజలు ఏ విధంగా భావిస్తారని ప్రశ్నించారు. విశాఖపట్నంలో మూడున్నర సంవత్సరాలుగా విజయసాయిరెడ్డి ఎంత దోపిడి చేశారో బిజెపి నాయకులకు తెలుసునని, దీనిపై అనేక సార్లు స్పందించారని గుర్తు చేశారు. కావున రాష్ట్రంలో జరుగుతున్న దోపిడిలను ప్రధానికి తెలియజేసి రాష్ట్రాన్ని కాపాడటం కోసం బిజెపి నాయకులు బాధ్యత తీసుకోవాలని కోరారు.

ఏ అర్హతతో మోదీ విశాఖ వస్తున్నారు

మిన్నంటిన నిరసనలు

విశాలాంధ్ర - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా విభజన హామీలు అమలు చేయకుండా ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటించకుండా 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిన నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే అర్హత లేదని వామపక్షాలు, అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక నెహ్రూ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఎం, సిపిఐఎం ఎల్, ఆమ్ ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసి ఏం మొహం పెట్టుకుని ప్రధానమంత్రి పర్యటిస్తారని అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్మిక హక్కులు హరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు అజయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, సీపీఐ నాయకులు వై.ఎన్ భద్రం, దొరబాబు, సన్యాసిరావు, తాకాశి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కోన లక్ష్మణ, కోరిబిల్లి జగదీష్, సూరిబాబు, రామచంద్రరావు, రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, ఆమ్ ఆద్మీ నాయకులు కె.వి.రమణ, కె.రామకృష్ణ, సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, శంకర్, తలెయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది/మధురవాద: ప్రధాని మోదీ విశాఖ జిల్లాకు వస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం

ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలనే డిమాండ్‌తో మధురవాడ జీవీఎంసీ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఎం నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.అప్పలరాజు, వి.సత్యనారాయణ మాట్లా డుతూ ప్రజలు కట్టిన పన్నుల సొమ్ముతో కార్పొరేట్లకు అన్నీ కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజ్ కుమార్. సీపీఐ కార్యకర్తలు ఎం.బంగారయ్య, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: విశాఖ ఉక్కు - ఆంధ్రులహక్కు అంటూ వామపక్షాలు నినదించాయి. స్టీల్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఏపీ విభజన హామీలు

నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కూడలిలో శుక్రవారం ఉదయం సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబులు మాట్లాడుతూ ఏపీకి అన్ని విధాల దగా చేసిన మోడీ ఏ మొహం పెట్టుకొని విశాఖపట్నం వస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి సిపిఎం డివిజన్ కార్యదర్శి బి.రమణి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: స్టీల్‌ప్లాంట్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి ప్రైవేటీకరణ ఆపాలంటూ శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం, వామపక్షాల

ఆధ్వర్యంలో మోదీ గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వామపక్ష నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, డి.సత్తిబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోడీతో చేతులు కలిపి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న స్థలాలను తాకట్టుపెట్టి, అభివృద్ధి లేకుండా పరిపాలన చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు ఎల్‌వి.రమణ, సిఐటి నాయకులు కె.నానాజీ, టి.ఈశ్వరరావు, నర్సీపట్నం నియోజకవర్గ మండల కార్యదర్శులు మేకా భాస్కరరావు, జోగురాజు, ఎం.పాదాలు, ఎస్.శ్రీరామ్మూర్తి, నాగేశ్వరరావు, సోడే శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు నిరసనగా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో సిఐటియు శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా సిటు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్న ప్రధాని మోడీ ఏ ముఖం పెట్టుకొని విశాఖకు వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, ప్రత్యేక హెూదా, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మోడీని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కండిపల్లి అప్ప లరాజు, రమణ, జి.చిట్టిబాబు, పి.శేషు, ముసిలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: స్థానిక మండల కేంద్రంలోని నాలుగు రోడ్డు జంక్షన్ వద్ద సిఐటియు గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వ రరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హెూదా, రైల్వేజోన్, గిరిజన యూనివర్సిటీ, ఆంధ్ర రాష్ట్రానికి గుండెకాయ లాంటి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తామని బహిరంగ ప్రకటన చేసిన నరేంద్ర మోడీకి విశాఖపట్నంలో వైసీపీ ఎలా ఘన స్వాగతం పలుకుతోందని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న, కిండంగి రామారావు, సిఐటియు మండల నాయకులు వి.సింహాద్రి, దాసు బాబు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు: ఎడ్ల

విశాలాంధ్ర - వి.మాడుగుల: స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఎడ్ల వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న ఉదయం 9 గంటలకు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని, మొదటి రోజు బాలల దినోత్సవం, నెహ్రూ చిత్రపటం ఆవిష్కరణ, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16న మ్యూజికల్ చైర్ పోటీలు, 17న న్యూస్ రీడింగ్ పోటీలు, 18న దేశభక్తి గీతాలు, పాటల పోటీలు, 19న ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, దిశా చట్టం గురించి వివిధ ప్రముఖులతో ప్రసంగం, 20న వారోత్సవాలు ముగింపు జరుగుతాయని తెలిపారు.

కుష్ఠు వ్యాధి, రక్తహీనత నివారణకు పాటుపడాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సంక్రమించే వ్యాధులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని వైద్యాధికారి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో కుష్ఠువ్యాధి,, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. బొల్లి మచ్చలు, స్పర్శ లేని మచ్చలు గల వారిని సకాలంలో గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్.గోవిందరావు, హెచ్‌వి, పిహెచ్‌ఎన్‌లు, ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి అర్హులకు పథకాలు అందించాలని జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం బీరం పంచాయితీలోని గ్రామాలను ఆమె సందర్శించారు. స్థానిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ ఎం.వెంకట గంగరాజు, నరసింహమూర్తి, వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల, ప్రవర్తన పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థినిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - రావికమతం: కన్నూరు పాలెంకి చెందిన శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలో తట్టబంద గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ గోకవాడ రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఐ కేర్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ వై.నా యుడు మాట్లాడుతూ వైద్య శిబిరానికి 55 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 12 మందికి శస్త్ర చికిత్స అవసరమని తెలిపారు.

జలపాతాల వద్ద అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - అనంతగిరి: జలపాతాల వద్ద సందడిగా గడిపేందుకు వచ్చే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి ఎస్ఐ కరక రాము సూచించారు. మండలంలో గల తాటిగూడ పరివాహక ప్రాంతంలో పర్యటకులు స్నానాలు చేస్తున్న ప్రదేశాలలో శుక్రవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. విహారం కోసం వచ్చే పర్యాటకులు విషాదంతో తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఉండాలంటే జలపాతాల వద్ద, నదుల వద్ద కాస్త అప్రమత్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.

నాడు నేడు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జికేవీధి: జీకేవీధి మండలం మొండిగడ్డ పంచాయతీ కొత్తవాడ గ్రామంలో నాడు నేడు పథకం ద్వారా స్కూల్ బిల్డింగ్ పనులకు స్థానిక ఎంపీపీ బోయిన కుమారి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సీఎం జగన్ పిల్లలకు మెరుగైన విద్య అందించటానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గాజువాకలో సీపీఐ నేత కసిరెడ్డి అరెస్ట్

విశాలాంధ్ర - గాజువాక సిటీ: ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా ముందస్తుగా గాజువాకలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజువాక నియోజకవర్గం పార్టీ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణను ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేసి పెదగంట్యాడ పోలీసులు తీసుకెళ్లారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పనిచేస్తున్న నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రధాని వద్ద మెప్పు పొందడం కోసం చూస్తున్నారని కసిరెడ్డి అన్నారు.

డిగ్రీ కళాశాలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనర్ పోలా భాస్కర్ నక్కపల్లి డిగ్రీ కళాశాలను శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు కళాశాలలో విద్య బోధిస్తున్న అధ్యాప కులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి, నిర్ధారించాలని వైఎస్ ఎంపిపి వీసం నానాజీ తెలిపారు.కేజీబీవీ దగ్గర్లో వారపు సంత సమీపంలో ఉన్న ఐదు ఎకరాలు స్థలానికి సంబంధించి వివరాలను తెలియజేసారు. దీనిపై నివేదికను తయారుచేసి పంపించాలని తహశీల్దార్ సుబ్రమణ్య శాస్త్రికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు.

సంతోషిమాత ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం: కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకొని ఆనందపురం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ సంతోషిమాత ఆలయంలో విశేష పూజలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త జగన్ మాట్లాడుతూ కొంతమంది భక్తులు విరాళాల రూపంలో కొంత స్థలం మంజూరు కోసం సహకరించాలని అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జగనన్న మోసం హ్యాష్‌ట్యాగ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్‌తో ఈనెల 12, 13, 14వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్టు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణాలు పేరుతో ఇళ్లు కట్టడానికి ఎక్కడెక్కడ భూసేకరణ చేసారో, ఎన్ని గృహాలు మంజూరు చేశారో, వాటి నిర్మాణం ఎంతవరకు పూర్తయిందో తెలుసుకోవడానికి డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించి ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెద్దం చైతన్య, ఆచంట దొర, జగ్గన్నదొర దుర్గారావు, శివలంక నాగమల్లి, రాజా రమేష్, పి.అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల ఆకస్మిక బదిలీ

విశాలాంధ్ర-యలమంచిలి: పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు కాంట్రాక్టు అధ్యాపకులను వివిధ కారణాలతో ఉన్నతాధికారులు ఆకస్మికంగా బదిలీ చేసిన సంఘటన పలు అనుమానాలను గురి చేస్తుంది. అయితే కళాశాల విద్యార్థులు మాత్రం బదిలీపై వెళ్లిన అధ్యాపకులు తిరిగి రావాలని కోరుతున్నారు. ఇటీవలే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆర్జేడీ శారద ఆకస్మికంగా వచ్చి కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ బాబు మీడియాకు సమాచారం ఇచ్చారు. ఆర్జేడీ ఈ నెల 9వ తేదీన ఆమె ఆకస్మికంగా కళాశాలకు వచ్చి అధ్యాపకులను పిలిపించి ఒక్కొక్కరితో మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కూడా సమావేశం అయిన

అనంతరం కళాశాలలో జరుగుతున్న పరిణామాలు గురించి ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న జూవాలజీ, కామర్స్ అధ్యాపకులను 10వ తేదీన కళాశాల నుంచి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. ఇదే విషయంపై ప్రిన్సిపాల్ వినోద్ బాబును ప్రశ్నించగా తాను గత సంవత్సరం నుంచి ఇంచార్జ్ ఆర్ఐఓగా విధులు నిర్వహిస్తున్నానని తనకు విషయాలేమి తెలియదన్నట్లు సమాచారమిచ్చారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యా సంవత్సరం మధ్యలో అధ్యాపకులను బదిలీ చేస్తే విద్యార్థులు భవిష్యత్ దెబ్బతింటుందని వెంటనే అధ్యాపకులను నియమించాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు.

ఇదే విషయంపై ఆర్జెడీ శారదని విశాలాంధ్ర ప్రతినిధి వివరణ కోరగా అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న కళాశాల కనుక బదిలీ అయిన అధ్యాపకులు స్థానంలో వెంటనే బోర్డు అధికారులతో చర్చించి అధ్యాపకులను నియమిస్తామని ఆమె ఫోన్‌లో తెలిపారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

స్టీల్ ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: దేశ ప్రధాని విశాఖపట్నం వస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయనని స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని ఏ కోడూరు గ్రామంలో శుక్రవారం విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా నమ్మకద్రోహం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌చార్జి పీవీజీ కుమార్, ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, సిఐటియు గోపాలపట్నం ఏరియా డివిజన్ సభ్యులు గూనూరు నాయుడు పాల్గొన్నారు.

పీఎం, సీఎం సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - చీడికాడ: విశాఖపట్నంలో శనివారం జరగనున్న పీఎం, సీఎం సభను జయప్రదం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ జలపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లాలం శారదా, వరలక్ష్మీ, జానకిరామ్, ఎంపీపీ కూరచా జయమ్మ, ఎర్ర అప్పారావు, వరవాడ అప్పారావు, మహేష్ రామారావు, బొడ్డు అప్పలనాయుడు, ఎంపీడీవో జయప్రకాశరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలలు రెండో శనివారం సెలవు పాటించాల్సిందే

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని వివిధ యాజమాన్యాల పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రెండో శనివారం సెలవు పాటించాల్సిందేనని లేకుంటే ఆయా స్కూళ్లు గుర్తింపు రద్దు చేయడమే కాకుండా శాఖా పరమైన చర్యలకు సిఫారసు చేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు. ఇదే అంశంపై ఇటీవల విశాఖ నగరంలో కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలతో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సమావేశంలో కమిషన్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందని అన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనంతగిరి: విద్యా రంగ సమస్యలపై ఈనెల 20వ తేదీన నిర్వహించే యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దబిడ్డ, బొర్రా, అనంతగిరి ఆశ్రమ పాఠశాలలను ఆయన పరిశీలించారు. బదిలీల అంశం తప్ప ఎలాంటి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ప్రస్తుతం ఉన్న సమస్యలతో పాటు అదనపు సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు అంబేద్కర్, శెట్టి రాంబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు పుడిగి దేముడు, నరాజి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వీధిలైట్లు తరలింపుపై పీలా ఆగ్రహం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 96వ వార్డు పరిధిలో పలుచోట్ల వీధిలైట్లు తొలగించి విశాఖపట్నం తరలిస్తున్న సిబ్బంది తీరుపై స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లైట్లను తీసుకెళుతున్న ఆటోను అడ్డగించి సిబ్బందిని నిలదీశారు. ప్రజలను చీకట్లో ముంచి మరో చోటుకి ఇక్కడ లైట్లు తరలించడం ఏమిటి అని నిలదీశారు. కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని శ్రీనివాసరావు విమర్శించారు.

రామాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-కొయ్యూరు: తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ పర్యవేక్షణ ఆధ్వర్యంలో మండలంలోని సింగరాలపాడు గ్రామంలో నిర్మించనున్న రామాలయానికి ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు స్థల పరిశీలన చేశారు. స్థల పరిశీలనకు వచ్చిన ఎస్-ఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ గంగాధర్, మండల ధర్మ ప్రచారక్ సన్యాసిరావు, ప్రతినిధులు రమాదేవి లింగమూర్తి, టీటీడీ ధర్మ ప్రచారక్ పద్మరాజు తదితరులను గ్రామ పెద్దలు ఉల్లి సూరిబాబు వెంకటేశ్వర్లు కనకరాజు తదితరుల ఆధ్వర్యంలో గ్రామస్తులు గిరిజన సాంప్రదాయ బద్ధంగా ఘనంగా స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.

విశాఖ చేరుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రయంకు శుక్రవారం రాత్రి 6:30 గంటలకు చేరుకున్నారు. అక్కడే ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు, సీనియర్ పార్టీ నేతలు పవనకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గాన సాగర తీరంలో ఓ హోటల్‌కి పవన్ చేరుకున్నారు. జనసేన మహిళ నాయకులు పవన్ కళ్యాణ్‌కు హారతులు ఇచ్చి నుదుట తిలకంబొట్టు దిద్ది స్వాగతం పలికారు. అయితే భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసేందుకు పవన్ విశాఖపట్నం మరోసారి రావడంతో పవన అభిమానంలో ఆనందం వ్యక్తం అయింది. ఏది ఏమైనా ప్రధాని నరేంద్ర మోడీతో పవన్ కళ్యాణ్ కలవడంతో జనసేన నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల విశాఖలో జరిగిన పరిణామాలు, రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని మోదీకి పవన్ వివరిస్తారని జనసేన పార్టీ నేతలు అంటున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర - మధురవాడ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటరీ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు ప్రజలను చైతన్య పరచాలని జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత సూచించారు. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు స్వతంత్రనగర్ 68,69 సచివాలయాల పరిధిలో జీవీఎంసీ జోన్-2 కమిషనర్ బొడ్డేపల్లి రాము ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఎలాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కార్యక్రమంలో 68, 69 సచివాలయ సెక్రటరీలు ఎం.శ్రీనివాస్, ఎం.సునీల్, వి.తరుణ్, కే.గోపికృష్ణ, వాలంటీర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు కాకర శ్రీనివాస్, మంగరాజు, సి.ఓ.ఆదినారాయణ, ఏఈ శ్రీనివాస్, ఆర్.ఐ.రమేష్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాసరాజు, మలేరియా ఇన్స్పెక్టర్ దీవెనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే అదీప్, కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లిలో కార్తీకమాసం పురస్కరించుకొని శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా జరిగింది. యల్లపు పరదేశినాయుడు, బొడ్డేటి లక్ష్మణరావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య, చిప్పల చందు, కంచిబోయిన సంతోష్, బొట్ట రాము, సదాశివుని రవితేజ, బొడ్డేటి జగదీష్, యల్లపు సత్యనారాయణ, యల్లపు కృష్ణ, కంచిబోయిన వెంకటరావు, రెడ్నం హరికుమార్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

రుణాల అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం గన్నవరం పిఎసిఎస్‌లో రుణాలల అవకతవకలపై డిసిసిబి అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసరావు శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సంఘంలో 2007లో అప్పటి పాలకవర్గం 23 మందికి బినామీ పేర్లపై రుణాలు మంజూరు చేశారు. అప్పటి నుంచి 2021 వరకు రుణాలు చెల్లించకపోవడంతో కొత్తగా వచ్చిన పాలకవర్గం ఈ అవకతవకలను బయటపెట్టింది. 23 మంది పేర్లతో సుమారు 50 లక్షల రుణాలు చెల్లించాలి. దీంతో కొత్త పాలకవర్గం రైతులకు నోటీసులు ఇవ్వడంతో రైతులు మేము ఎటువంటి రుణాలు తీసుకోలేదని, మా పేర్లపై అప్పటి పాలకవర్గం అధ్యకులు రుణాలు తీసుకున్నారని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ముగ్గురు రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో గన్నవరం పిఎసిఎస్ వద్ద విచారణ చేపట్టారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని డిసిసిబి అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించి కార్మికుల హక్కులను హరిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగవిల్లి నాగభూషణం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పారిశ్రామిక ప్రాంతం పరిధి మల్కాపురం హెచ్పిసిఎల్ ప్రధాన గేటు వద్ద ఆకలిపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ విశాఖ వచ్చి వెళ్ళేసిన సందర్భంగా ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యాదవ్, కార్య నిర్వాహక అధ్యక్షులు తాతబాబు, సిఐటియు నాయకులు పైడిరాజు, పెంటారావు, టీఎన్‌టీయూసీ నాయకులు లక్ష్మణరావు, ఆదిబాబు పాల్గొన్నారు.

20న గౌరీపరమేశ్వరుల కల్యాణం

విశాలాంధ్ర - మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు గౌరీ సేవా సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు, నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేట ప్రసాద్‌ను గౌరీ పరమేశ్వరుల కల్యాణ ఆహ్వానాన్ని అందజేశారు. 20వ తేదీన 60వ వార్డు శ్రీహరిపురం ఇందిరా కాలనీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో కల్యాణం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దొడ్డి సీతారాం, ఆడారి రామకోటి, అచ్యుతరావు, కాళ్ళ గణేష్, దాడి త్రినాధరావు పాల్గొన్నారు.

రెండో రోజు అనితమ్మ పల్లె పలకరింపు

విశాలాంధ్ర - పాయకరావుపేట: తీజజ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనితమ్మ పల్లె పలకరింపు రెండో రోజు కార్యక్రమం పట్టణంలోని నాగరాజు పేటలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీను, యాళ్ళ వరహాల బాబు, కంకిపాటి వెంకటేశ్వరావు, కే.ధనలక్ష్మి, గోవిందు, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, బొడపాటి శ్రీను, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాల వరసిద్ధి వినాయకని ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర రావికమతం: భక్తుల అభీష్టం సత్వరమే నెరవేరాలని మండలంలో టి.అర్జాపురం అత్యంత మహిమాన్వితమైన శ్రీ శ్రీ శ్రీ బాల వరసిద్ధి వినాయకుని ఆలయంలో కార్తీకమాస మృగశిర నక్షత్ర ప్రయుక్త భృగు వాసర, సంకష్టహర చతుర్థి" శుభ పర్వదినం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణరావు తెలిపారు.

మోదీ జీ.. వైసీపీ భూదందాలు, అరాచకాలు తెలుసుకోండి....!

టీడీపీ నేతలు బండారు, వెలగపూడి, పల్లా శ్రీనివాస్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ, వైసిపి నేతలు వేలకోట్ల భూములను కొల్లగొడుతున్నారని వీటిపై ప్రధాని మోదీ విచారణ జరిపించాలని టిడిపి సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ రాకను టిడిపి ఆహ్వానిస్తుందని, కాకపోతే రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న వైసీపీతో సభ నిర్వహించడం ప్రజలు హర్షించడం లేదన్నారు. వైసిపి నేతల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, జగన్మోహన్ రెడ్డి కేసులో నుండి తప్పించుకోవడానికి మోదీ కాళ్లు పట్టుకున్నారన్నారు. సంపూర్ణ మద్యపానం అని చెప్పిన జగన్ రూ.11 వేల కోట్లకు ఎలా ఆర్డర్లు ఇచ్చారని బండారు ప్రశ్నించారు. ఏయూ గ్రౌండ్స్ లో లక్ష మంది సామర్థ్యం కలిగితే, మూడు లక్షల మందితో సభ అని మోడీకి మభ్యపెట్టే ప్రయత్నం విజయసాయిరెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ సభలో మూడు రాజధానులకు మద్దతుగా ప్లే కార్డులు ప్రదర్శించేలా వైసిపి ప్రయత్నాలు చేస్తుందని దీన్ని ప్రధాని మోదీ గమనించాలని తెలిపారు. మోదీ పవన్ కలిస్తే వైసీపీకి వణుకువస్తుందని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం లో వైసీపీ నేతల హస్తముందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎండి నజీర్, ప్రచార కార్యదర్శి పోతన రెడ్డి పాల్గొన్నారు.

త్వరలో ఎన్ఏఓబీ నిర్వాసితుల సమస్యలు పరిష్కారం

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర - అనకాపల్లి: రాంబిల్లి మండలం ఎన్ఏఓబి (నావికాదల ప్రత్యామ్నాయ స్థావరం) నిర్వాసితుల సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు లోబడి నాలుగు నెలలలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి తదగుణంగా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి, పాఠశాలలు నిర్మించేందుకు, రోడ్లు శ్మశానాలు అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. జెట్టీల నిర్మాణం మంజూరయ్యే వరకు సాంప్రదాయ మత్స్యకారులకు జీవనభృతి కల్పిం చేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడానికి అధికారులు, మత్స్యకార నాయకులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు, ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, వప్పల చలపతిరావు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ, మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు, ఆర్డీవో చిన్నికృష్ణ, మత్స్యకార నాయకులు లోక నాథం, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పిల్లి శ్రీనివాసరావు, అరుంధతి, శివాజీ, హరి బాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు ఆపండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు వెనక్కి తీసుకున్నట్టుగా మోడీ ప్రకటన చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ డిమాండ్ చేశారు. మద్దిలపాలెంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖకు వస్తున్న సందర్భంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసారని విమర్శించారు. ఒకపక్క రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నటువంటి మోడీ ప్రభుత్వానికి ప్రభుత్వం దాసోహమై పనిచేస్తుందని విమర్శించారు. ఆంధ్ర యూనివర్సిటీలో జరిగే సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోడీని నిలదీయాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులపై ఖండన...

విశాఖపట్నంలో జరుగుతున్న మోడీ బహిరంగ సభకి విఘాతం కల్పిస్తారని కుంటి సాకులతో వామపక్ష పార్టీల నాయకులను, ట్రేడ్ యూనియన్ల నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ మద్దిలపాలెం జోన్ అధ్యక్షులు కృష్ణారావు తీవ్రంగా ఖండించారు.

నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు వుండాలి

విశాలాంధ్ర - పాడేరు: స్థానిక తలారిసింగి జి.టి.డబ్ల్యూ సిఏహెచ్ బాయ్స్ స్కూల్‌లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకొని దేశానికి గర్వకారణంగా ఉండేదుకు పాటు పడాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ల్యాబ్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఉన్న వర్కింగ్ మోడల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించి వాటి పనితీరును కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ విద్యార్థులను అభినందిస్తూ నూతన ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. స్టెమ్ రోబో సిబ్బందికి కంప్యూటర్స్ ఏర్పాటు చెయ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కొండలరావు, డీఈఓ డా రమేష్, ఏ.టి.డబ్ల్యూఓ రజని, స్టెమ్ టెక్నాలజీ సిబ్బంది, స్కూల్ హెచ్.యం, సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణమే అధ్యాపకులను నియమించాలి

విశాలాంధ్ర - యలమంచిలి: ఎలమంచిలి గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకుల బదిలీ ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మార్వో రాణీ అమ్మాజీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బి.బాబ్జి మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో అధ్యాపకులను బదిలీ చేయడం సరైనది కాదు అని ఆరోపించారు. దీనివలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ఇప్పటివరకు కొనసాగుతున్న అధ్యాపకులను బదిలీ చేయడం వల్ల కొత్త అధ్యాపకులు రావడం వారి బోధన శైలి కొత్తగా ఉండటం వలన విద్యార్థులకు తీవ్రమైన నష్టం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎం.బాలాజీ, డివిజన్ నాయకులు కావ్య, శాంతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర - యలమంచిలి: రాష్ట్రస్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారులు ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ వినోద్ బాబు హర్షం వ్యక్తం చేశారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన క్రీడాకారులు విశాఖపట్నంలో డాక్టర్ ఎల్‌బి జూనియర్ కళాశాలలో నిర్వహించిన అండర్ 19 స్థాయి క్రీడా పోటీలలో బాలుర, బాలికల విభాగంలో పలువురు విద్యార్థులు, విద్యార్థినులు అర్హత సాధించారు. బాలుర విభాగం నుండి గణపతి, ఏసుబాబు, భాను ప్రసాద్ వెంకటేశ్వర్లు నరేంద్ర లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, కన్నయ్యలు సాధించగా బాలికల విభాగం నుండి మహాలక్ష్మి రేవతి, చరిష్మా, లక్ష్మీ, నాగలక్ష్మి, జయ శ్రీ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఎలమంచిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడల్లో కూడా రాణిస్తున్నందుకు ప్రిన్సిపాల్‌తో పాటుగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

జగనన్న కాలనీల్లో మోసాలను వెలికితీస్తాం

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన

విశాలాంధ్ర - నర్సీపట్నం: పేద ప్రజలకు ఇళ్లు ఇస్తామన్న వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల్లో చేసిన మోసాలను వెలికితీస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం గొలుగొండలో జనసేన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు ఈ నెల 12, 13, 14 తేదీల్లో జగనన్న ఇళ్లు...పేదల కన్నీళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 12న నర్సీపట్నం మున్సిపాలిటీ బయపురెడ్డిపాలెం వద్ద గల టిడ్కో ఇళ్ల వద్ద, 13న నాతవరం మండలంలో జగనన్న కాలనీ వద్ద, 14న గొలుగొండ, మాకవరపాలెం మండలాల్లోని జగనన్న కాలనీల వద్ద జగనన్న ఇళ్లు..పేదల కన్నీళ్లు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, దుంపలపూడి సహదేముడు, మాకిరెడ్డి వెంకటరమణ, పల్లాదుల ప్రసాద్, వీసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సారా మీద పరివర్తన కార్యక్రమం

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం పెదవలస పంచాయతీ పెదవలస కాలనీలో జీకేవీధి ఎస్సై అప్పలసూరి సారా మీద పరివర్తన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సారా వంట ఉండేవారు సారా వంట మానుకోవాలన్నారు. సారా కేసు నమోదు అయితే ఒక సంవత్సరం వరకు బెయిల్ ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనందరావు, మహిళా పోలీస్ ప్రమీల వాలంటీర్స్, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు 400 మంది పట్టభద్రుల దరఖాస్తులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం 400 మంది పట్టభద్రులు దరఖాస్తు చేసినట్లు మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ దరఖాస్తులను పరిశీలన చేస్తున్నామన్నారు. గడువు ముగియడంతో ఇకపై ఎవరైనా దరఖాస్తు చేసినా తీసుకోమని వారు చెప్పారు.

రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్పొరేటర్ పర్యటన

విశాలాంధ్ర - మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత వార్డు పరిధిలో గల మారికవలస రాజీవ్ గృహకల్పకాలనీ, జే.ఎన్ ఎన్.యు.ఆర్.ఎమ్. కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ప్రజలు ముఖ్యంగా యు.జి.డి. పైపులైన్లు నిండిపోయి తీవ్ర దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నామని కార్పొరేటర్‌కు తెలియజేశారు. కార్పొరేటర్ హేమలత స్పందిస్తూ తక్షణమే జీవీఎంసీ శానిటేషన్, యు.జీ.డి. సిబ్బందిని రప్పించి యుద్ధప్రాతిపదికన సిబ్బందితో నిర్మూలన చర్యలు చేపట్టించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సచివాలయ సెక్రటరీలు, యు.జి.డి సిబ్బంది స్థానిక వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీలు, దళితులపై పెరుగుతున్న దాడులు

విశాలాంధ్ర - నర్సీపట్నం: ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలోని బిసిలు, దళితులపై దాడులు అధికమయ్యాయని మాజీ మంత్రి కెఎస్.జవహర్ ఆరోపించారు. శుక్రవారం మాజీ మంత్రి జవహర్ ఆధ్వర్యంలో కొవ్వూరు నుంచి 50 కార్లలో నర్సీపట్నంలోని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుకు సంఘీభావం తెలియజేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో జవహర్ మాట్లాడుతూ చెత్త పన్నుపై ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన మొదటి వ్యక్తి అయ్యన్నపాత్రుడు అన్నారు. అయ్యన్న టీడీపీ కేడర్‌లో ఆత్మవిశ్వాసం నింపారన్నారు. బీసి అయినందువల్లే అయ్యన్నను టార్గెట్ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరుకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పొగరాని గ్యాస్‌తో ప్రయోజనాలు

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ గిరిజన ప్రాంతం మండలాలలో క్రాప్ జోన్ సంస్థ వారి సహకారంతో బయోమాస్ కుక్ స్టవ్స్ పొగరాని పొయ్యి ఉచితపంపిని జరుగుతుందని పొగరాని పొయ్యి పై అవగాహన కార్యక్రమాలు. నిర్వహించడం జరుగుతుందని సంస్థ ఎండి సాయిబాబా తెలిపారు . ఈ అవగాహన కార్యక్రమాలు ఏజెన్సీ మండలాలకు ప్రతీ మండలంలో రెండు పంచాయితీలకు ఈ నెల 14 నుంచి డిశంబర్ 04 తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పొగరాని పొయ్యి కొరకు పేరు నమోదు చేయించుకున్న వారు హాజరు కాగలరని అయన ఒక ప్రకటనలో తెలిపారు . ఆరోగ్యానికి హానికరమైన, బాధాకరమైన పాతవంట పొయ్యిలకు స్వస్తి పలకాలన్నారు.ఈ కార్యక్రమం సంస్థ లక్ష్మణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం వైద్య కళాశాల మరియు ఆస్పత్రి, జాతీయ సేవా విభాగం, యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక భీమిలీలోని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ బాలసదనంలో గీతం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 50 మంది బాలలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు అందజేసారు. విద్యార్థుల సేవా నిరతిని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు అభినందిచారు. యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పుండరి కాక్షయ్య తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు.